

రేపు కలెక్టరేట్‌లో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి- రాయచోటి

స్థానిక రాయచోటి కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో శనివారం మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ఉపాధి కార్యాలయం, జిల్లా నైపుణ్యా భివృద్ధి సంస్థ అన్నమయ్య జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం 9:00 గంటలకు ఉంటుందన్నారు. అపోలో ఫార్మసీస్ లిమిటెడ్ వారు ఫార్మసిస్టు, ఫార్మసీ అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీ కోసం వినూత్న ఫెర్టిలైజర్స్ వారు సేల్స్ రెప్రజెంట్ల ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. ఉద్యోగాలకు పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లమా, ఏదైనా డిగ్రీ, డి ఫార్మసీ, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, పీజీ అర్హత గల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.8 వేల నుంచి రూ. 20వేల వరకు హోదాను బట్టి వేతనం ఇస్తారన్నారు. అభ్యర్థులు వారి విద్యార్హతను బట్టి సంబంధిత ధ్రువ పత్రాలు, ఫొటోలు తీసుకొని ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. ఆసక్తి గల మహిళా, పురుష అభ్యర్థులు ఉద్యోగ మేళాలో పాల్గొని అర్హతకు తగిన ఉద్యోగం పొందవచ్చునని, మరిన్ని వివరాలకు 9153695289లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆగని పోరు.. నినాదాల హోరు

- మానవహారాలు, భిక్షాటన చేస్తూ నిరసన
- జిల్లా వ్యాప్తంగా 10వ రోజూ కొనసాగిన సమ్మె



బి.కొత్తకోట భారీ మానవహారంలో అంగన్వాడీలు

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ అన్నమయ్య జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 10వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఆయా కార్యాలయాల ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జిల్లా వ్యాప్తంగా భిక్షాటన చేస్తూ, మానవహారాలు, ర్యాలీలు నిర్వహిస్తూ నిరసన తెలిపారు. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు డిమాండ్ చేశారు. తొమ్మిది రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తీవ్రమైన ఎండను లెక్క చేయకుండా జీతాల పెంపుదలకు బంగ్లా నుండి కలెక్టరేట్ వరకు దాదాపు 6 కిమీ పాదయాత్రతో పాటు కలెక్టరేట్ ఎదుట జాతీయ రహదారిపై భారీ మానవ హారంతో నిరసన తెలిపారు. ట్రాఫిక్ అంతరాయంతో ఉద్రిక్తత ఏర్పడింది. జెసి ఇతర వాహనాలు కలెక్టరేట్ నుండి ఇంటికెల్లే క్రమంలో అంగన్వాడీలు అడ్డుకున్నారు. పోలీసులు సమన్వయంతో వెళ్లిపోగా అంగన్వాడీలు ఎఒ బాలకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కన్నా అదనంగా రూ.వెయ్యి అదనంగా ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, బీమా అమలు చేయాలన్నారు. పెండింగులో ఉన్న సెంటర్ అద్దెలు, 2017 టిఎ బిల్లులు, ఇతర బకాయిలు వెంటనే ఇవ్వాలని కోరారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేస్తూ, ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని కోరారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలకొట్టడాన్ని ఆపాలని, అంగన్వాడీల నోటిఫి కేషన్ గడువు ఈ నెల 30కి పెంచాలని, జిల్లా వ్యాప్తంగా 8 నెలల పెండింగ్ సెంటర్ అద్దెలకు బడ్జెట్ వచ్చినా ఇవ్వకుండా అధికారులు వేధిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీలు సిద్ధమ్మ, బంగారుపాప, ఖాజాబి, విజయమ్మ, రమణమ్మ, పద్మజ, మస్రూన్ బి, జయ లక్ష్మిదేవి, రెడ్డెమ్మ, ఉమా, శైలజ, సుమలత, సబీనా, సిఐటియు నాయకులు మాధవయ్య పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుంచి మన్నూరులోని రూరల్ పోలీస్ స్టేషన్ వరకు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ర్యాలీగా వెళ్లి కొత్త బస్టాండ్ కూడలి వద్ద మానవహారంగా నిలబడి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎస్ రాయుడు, పట్టణ కార్యదర్శి సికిందర్, అంగన్వాడీ కార్యకర్తలు రమాదేవి, సుజాత, ఈశ్వరమ్మ, శివరంజని, విజయ, అమరావతి పాల్గొన్నారు. అంగన్వాడీలకు జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకట రమణ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు భాస్కర్ పంతులు, రజిత పాల్గొన్నారు.



రాయచోటి : ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

పీలేరు: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో అంగన్వాడీలు మానవహారంగా ఏర్పడి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు దనాసి వెంకటరామయ్య, ఎఐటి యుసి నాయకులు టియల్ వెంకటేష్, నరసింహులు, అంగన్వాడీ యూనియన్ నాయకులు సరళమ్మ, రెడ్డమ్మ, శారద, ప్రేమ, ఎల్లమ్మ, రూప, సుహాసిని, శోభ పాల్గొన్నారు. **బి.కొత్తకోట:** నగర పంచాయతీ రోడ్డు కూడలిలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు మానవహారంగా ఏర్పడి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో బి.కొత్తకోట, పిటిఎం, ములకలచెరువు మండలాల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు. **మదనపల్లి:** స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా వచ్చి స్థానిక చిత్తూరు బస్టాండ్ వద్ద వాల్మీకి సర్కిల్‌లో మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు, నాయకులు తెలకపల్లి హరింద్రనాథ్ శర్మ, ప్రభాకర్ రెడ్డి, మధురవాణి మాట్లాడుతూ 10 రోజులుగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌరీ, కరుణ, స్వారూపా, భూకైలేశ్వరి, అమ్మాజీ, విజయ, అఖిరున్నిసా, భాగ్య, గీతా సుజాని, శ్రీవాణి, ఈశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** సిడిపిఒ కార్యాలయం వద్ద అంగన్వాడీలు మానవహారంగా నిలబడి సమ్మె కొనసాగించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షులు సుకుమారి, ప్రాజెక్ట్ కార్యదర్శి ఓబులమ్మ, సెక్టార్ లీడర్లు రుక్మిణి, లక్ష్మీదేవి, ప్రభావతి పాల్గొన్నారు.



మదనపల్లె : మానవహారంలో పాల్గొన్న సిపిఎం నాయకులు, అంగన్వాడీలు



పీలేరు : మానవహారంగా ఏర్పడి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న లైన్‌మెన్‌లు

లైన్‌మెన్‌ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

జూనియర్ లైన్ మెన్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం లైన్‌మెన్‌లు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి, జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, కమిషనర్ గంగా ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ లైన్‌మెన్‌లను సచివాలయాలకు అనుసంధానం చేయాలని, ప్రభుత్వానికి నివేదించాలని ఇప్పటికే 140 మందిపైగా జూనియర్ లైన్‌మెన్‌లు విద్యుత్ ప్రమాదాల బారిన పడి మరణించారని, మరో 300 మందికిపైగా ప్రమాదాలకు గురై చికిత్స పొందుతున్నారన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి కడప జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తమని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగుల సంఘం స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లికార్జున అన్నమయ్య జిల్లా జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఎనర్జీ ఎంప్లాయిస్ అధ్యక్షులు రెడ్డి రాజు, వీరశంకర్, ఇమామ్ బాషా, శ్రీను నాయక్, శ్రీకాంత్, జూనియర్ లైన్‌మెన్‌లు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ విజేతగా హోత్రిశ్రీ

ప్రజాశక్తి-పీలేరు :ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీపద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో రెండురోజుల పాటు జరిగిన రీజినల్ లెవెల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2023 పోటీలు ముగిసాయి. షటిల్ బ్యాడ్మింటన్ క్రీడ సింగల్స్, డబుల్స్‌లో పీలేరుకు చెందిన జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, కోచ్ టి.ప్రభాకర్‌రెడ్డి కుమార్తె, జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి టి.హోత్రిశ్రీ జిల్లాలోని అంగళ్ల గోల్డెన్ వ్యాలీ పాలిటెక్నిక్ తరపున ఆడి విజేతగా నిలిచింది.

ఓటర్ల సవరణ ప్రక్రియ తనిఖీ

ప్రజాశక్తి- రాయచోటి

రాయచోటిలో చేపడుతున్న ఓటర్ల సవరణను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ అన్నమయ్య జిల్లాకు ఓటర్ల జాబితా పరిశీలకులుగా నియమించిన మురళీధర్‌రెడ్డి(ఐఎఎస్ఐ), జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామిలతో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాయచోటిలోని మహబూబ్ బాషావీధిలో జరుగుతున్న సవరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. బిఎల్‌ఒలతో వివిధ అంశాలపై పలు ప్రశ్నలు అడిగి తగు సూచనలు చేసి ఓటర్ల జాబితా పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన వివిధ ఫార్ములను త్వరగా పూర్తి చేయాలని పెండింగ్‌లో ఉంచరాదని చెప్పారు. అంతకుముందు రాయచోటి నియోజకవర్గంలోని తహశీల్దార్లతో సమీక్ష నిర్వహించి తగు సూచనలు చేశారు.

మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తా : 'పోలి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మార్కెట్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా ఎంపికైన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలి మురళిరెడ్డి తెలిపారు. గురువారం బోయినపల్లిలోని మార్కెట్ యార్డులో మేడా మల్లిఖార్జునరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ మునక్కాయల సునీత, పోలి మురళిరెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఇరువురు దంపతులు కావడం చేత సామరస్యంగా మార్కెట్టు, రైతాంగ అభివృద్ధికి కృషి చేయాలని మేడా మల్లిఖార్జున రెడ్డి సూచించారు. తమకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మేడా, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిలకు ఈ సందర్భంగా మురళి రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



మురళిరెడ్డితో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే మేడా

స్టేడియానికి అంతర్జాతీయ గుర్తింపు తెస్తాం : కలెక్టర్



స్టేడియం ప్రారంభోత్సవంలో కలెక్టర్, ఎమ్మెల్యే, జెసి

ప్రజాశక్తి- రాయచోటి

నక్కావాండ్లపల్లెలో ఏర్పాటు చేసిన క్రికెట్ స్టేడియానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొస్తామని కలెక్టర్ గిరీష, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నక్కావాండ్లపల్లిలో నూతనంగా నిర్మించిన క్రికెట్ స్టేడియాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా దాదాపు 29 ఎకరాలలో క్రికెట్ స్టేడియాన్ని నిర్మించామని చెప్పారు. క్రికెట్ స్టేడియానికి ఇచ్చిన భూమికి బదులుగా వారు ఏవైతే కోరుకున్నారో వాటిన్నంటిని అమలు చేస్తామన్నారు. భవిష్యత్తులో క్రికెట్ స్టేడియాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే విధంగా చర్య తీసుకుంటా మన్నారు. సాప్ వైస్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన ధ్యానచంద్రతో మాట్లాడానని, ఇక్కడ ఉన్న క్రికెట్‌స్టేడియానికి అనుగుణంగా కబడ్డీ, ఖోఖో లాంటి క్రీడలను కూడా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. గ్యాలరీని, డ్రెయినేజీని రూ. 75 లక్షలతో నిర్మాణం త్వరలో చేపట్టనున్నారన్నారు. అతి త్వరలో రాయచోటిలో రంజి మ్యాచ్‌లను మనం చూడవచ్చని చెప్పారు. స్టేడియం నిర్మాణంలో సహాయ సహకారాలు అందించిన ముఖ్యమంత్రి ఒఎస్‌డి ధనుంజయరెడ్డికి, కలెక్టర్ గిరీష పిఎస్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాయచోటికి క్రికెట్ స్టేడియం, శిల్పారామం, నగర వనం లాంటి ఎన్నో అభివృద్ధి పనులను కేటాయించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలతో పాటు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ క్రికెట్ స్టేడియం అన్నమయ్య జిల్లాకు ఒక మణిహారం అని కొనియాడారు. రాయచోటిలో నూతనంగా నిర్మించిన క్రికెట్ స్టేడియాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రారంభించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. నూతనంగా ఏర్పాటైన అన్నమయ్య జిల్లా అభివృద్ధికి మౌలిక సదుపాయాలు చాలా ముఖ్యమని, వాటిలో భాగంగానే శిల్పారామం, నగరవనం లాంటి అభివృద్ధి పనులను మన జిల్లాకు కేటాయించారన్నారు. నక్కావాండ్ల పల్లి లో 29 ఎకరాలలో ఏర్పాటుచేసిన క్రికెట్ స్టేడియం కేవలం క్రికెట్ కోసం మాత్రమే కాదని, ఈ ప్రాంతం ఒక క్రీడల కేంద్రంగా అభివృద్ధి చెందనుందని చెప్పారు. ఫుట్‌బాల్ ఇతర క్రీడలకు ఇండోర్ స్టేడియం నిర్మాణం కోసం రూ.50 కోట్లకు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపించామని చెప్పారు. సచివాలయం స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం మొదలవబోతోందన్నారు. ఈ స్టేడియం నిర్మాణంలో రాయచోటి ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారని ఆయన సహాయ సహకారాలు లేకుంటే ఇది సాధ్యమయ్యేది కాదన్నారు. స్టేడియం నిర్మాణంలో ప్రజలను ఒప్పించి నిర్మాణానికి సహకరించేట్లుగా చేసిన నక్కావాండ్లపల్లి సర్పంచ్ ప్రభావతమ్మ సేవలు అభినందనీయమన్నారు. క్రికెట్ స్టేడియం నిర్మాణంలో సహకరించిన నక్కావాండ్లపల్లి ప్రజలకు, ఆర్ అండ్ బి ఇంజనీర్లకు, భూమి ఆక్రమణ కాకుండా కాపాడిన అధికారులకు, నిర్మాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం క్రికెట్ స్టేడియం కు అనుబంధంగా గ్యాలరీ, డ్రెయినేజీ సిస్టం, పాదచారులకు వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, కలెక్టర్ గిరీష పిఎస్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గురు మోహన్లతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఆర్‌అండ్‌బి ఎస్ఇ సహదేవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, రాయచోటి మునిసిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష, నక్క వాండ్లపల్లి సర్పంచ్ ప్రభావతమ్మ, తిరుపాల్ నాయుడు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

కలెక్టరేట్ ఎదుట రెండో రోజూ ఎస్ఎస్ఎ ఉద్యోగుల నిరసన దీక్ష

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె గురువారం రెండవ రోజుకు చేరింది. సమ్మెకు మద్దతుగా ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేసి అన్ని వర్తింపజేయాలని కోరారు. విద్యా శాఖలో ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో చేరడానికి కృషి చేస్తున్న, విద్యా వ్యవస్థను బలపరుస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సాధారణ జీవితం గడపలేక పోతున్నారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పర్మనెంట్ చేస్తానన్న హామీని నెరవేర్చాలని కోరారు. హెచ్‌ఆర్ఎ, డిఎ, టిఎ వర్తింపజేయాలని, సామాజిక పథకాలైన ఇపిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు అన్ని సంక్షేమ పథకాలు అమలు అయ్యే విధంగా చూడాలని, వడ్డీ లేని రుణాలు అందించాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న పార్ట్ టైం విధానాన్ని రద్దు చేసి ఫుల్ టైం కాంట్రాక్ట్ అమలు చేసి వేతనాలు పెంచాలని కోరారు. ఎస్ఎస్ఎ ఉద్యోగులు తలపెట్టే ఏ కార్యక్రమానికైనా తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎపిపిఎఫ్ జిల్లా అధ్యక్షులు హరిబాబు, సిఆర్ఎంటి ఆంజనేయులు, వై.చంద్రకళ, సిసిఆర్ సుధాకర్, పి.సుధాకర్, పిటిఐ లక్ష్మీదేవి, సమగ్రశిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

విద్యార్థులు ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలి : 'గడికోట'



విద్యార్థికి ట్యాబ్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో టెక్నాలజీతో కూడిన విద్యను అందిస్తున్నారని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటిలోని మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేతోపాటు కలెక్టర్ గిరీష పిఎస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బైజుస్ వారి సహకారంతో ట్యాబ్‌ల ద్వారా విద్యను అందించడం దేశంలోనే ప్రథమం అన్నారు. ఎనిమిదవ తరగతి విద్యార్థులకు పాఠాలను వీడియోల ద్వారా బోధిస్తే బాగా అర్థమవుతాయని ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన అన్నారు. ట్యాబ్‌లను కేవలం విద్య కోసమే ఉపయోగించుకోవాలని, ఇతర ఎటువంటి వీడియోలను చూడరాదని పిల్లలకు సూచించారు. కిందటి సంవత్సరం 8వ తరగతి (ప్రస్తుత 9వ తరగతి)పిల్లలకు అందించిన ట్యాబ్‌లు ఉపయోగకరంగా ఉన్నాయా లేదా అని విద్యార్థులను అడగగా చాలా ఉపయోగపడుతున్నాయని విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్య ఉంటేనే దేశ భవిష్యత్తు బాగుంటుందని, కలెక్టర్, జెసిలు సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చారని, వారిని ఆదర్శంగా తీసుకొని బాగా చదువుకోవాలని పిల్లలకి సూచించారు. కలెక్టర్ గిరీష మాట్లాడుతూ రాష్ట్ర, దేశ భవిష్యత్తు పిల్లల చదువులపై ఆధారపడి ఉంటుందని, అమెరికా, చైనా లాంటి దేశాలతో పోటీ పడాలంటే టెక్నాలజీతో కూడిన చదువు అవసరమన్నారు. తాను డిగ్రీ చదువుతూ ఉండగా కంప్యూటర్‌ను మొదటిసారిగా వాడానని, నేటితరం పిల్లలకు ఎనిమిదవ తరగతిలోనే రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం చేపడుతోందన్నారు. ట్యాబుల ద్వారా అందించే విద్యను పిల్లలందరూ సద్వినియోగం చేసుకొని వారి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. పిల్లలు పాఠాలు చదవడం కంటే దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా ఎక్కువగా అర్థం చేసుకుంటారని పలు నివేదికలు పేర్కొన్నాయని చెప్పారు. ట్యాబ్‌ల ద్వారా పాఠాలు పిల్లలకు బాగా అర్థం అవుతాయన్నారు. అన్నమయ్య జిల్లాలో దాదాపు 16 వేల ట్యాబులను పంపిణీ చేస్తున్నట్లుగా తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, విద్యాశాఖ అధికారులు, రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష పాల్గొన్నారు.

నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో పేదలు, రోడ్ల పక్కన శయనించేవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు పి.వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుతం రోజురోజుకి చలి విపరీతంగా పెరిగిపోతోందని, పేదలు, అనాధలు, బిచ్చగాళ్ళు చలిని భరించలేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. అలాంటి వారి కోసం గత 11 సంవత్సరాలుగా తమ సంస్థ ద్వారా పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు మణి, కృష్ణయ్య, శరత్ బాబు, సుబ్బారావు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు. పట్టణానికి చెందిన తెలుగు పండితులు, తెలుగు భాషా సంరక్షణ సమితి జిల్లా సహాయ కార్యదర్శి గంగనపల్లి వెంకటరమణ తన పుట్టినరోజు సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్, ఆర్‌టిసి బస్టాండులోగల యాచకులకు శాలువాలు పంపిణీ చేశారు. రోజురోజుకు చలి విపరీతంగా పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితులలో దైన్య స్థితిలో ఉన్న యాచకులకు తన వంతు సహకారం అందించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టానని పేర్కొన్నారు.



యాచకులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న పి.వెంకటరమణ



మాట్లాడుతున్న బాస్ నాయకులు

అంబేద్కర్ ఆశయ సాధనకు అలుపెరగని పోరాటం

ప్రజాశక్తి - రాయచోటి

విశ్వ విజ్ఞాని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయమైన సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేస్తామని ఆ సంస్థ 11వ వార్షికోత్సవ వేడుకల్లో వివిధ సంఘాల నేతలు అభివర్ణించారు. రాయచోటి పట్టణంలో బాస్ 11వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం, గురువారం రెండు రోజుల పాటు నిర్వహించారు. వేడుకలల్లో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నుంచి శివాలయం సర్కిల్ వరకూ అంబేద్కర్ చిత్రపటంతో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆర్‌ఆర్ కల్యాణ మండపంలో జైభీమ్ మహాసభ నిర్వహించారు. బాస్ రాష్ట్ర కార్యదర్శి పల్లం తాతయ్య అధ్యక్షత వహించారు. ఈ మహాసభకు బాస్ వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్ తోపాటు వీసీకే పార్టీ తెలుగు రాష్ట్రాల ఇన్‌ఛార్జి బాలసింగం, ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ముపాలెం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రెండ్రోజుల పాటు నిర్వహించిన వివిధ జిల్లాలకు చెందిన బాస్ నాయకులు ముత్యాల మోహన్, పాలకుంట శ్రీనివాసులు, బాలకృష్ణ, వినోద్, సచిన్, అడ్వకేట్ మహేష్, లతోపాటు స్థానిక నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.



కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి

విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి-కలకడ

ప్రతి ఒక్కరూ విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పిహెచ్‌సిలో జగనన్న ఆరోగ్య సురక్ష కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన కంటి అద్దాలను పంపిణీ చేశారు. కంటి పరీక్షలు నిర్వహించిన వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆరోగ్య కార్యకర్తలకు, ఎంఎల్‌హెచ్‌పిలకు సూచించారు. దేవలపల్లి 37 మందికి, కె.దొడ్డిపల్లి 31 మందికి, కదిరాయిచెరువు 48 మందికి, ముడియంవారిపల్లిలో 39 మందికి, దిగుపాలెం 53 మందికి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జయరామయ్య, పిహెచ్ఎన్.కె. సుబ్బరమ్మ. సూపర్‌వైజర్ ఎమ్. వెంకటేశ్వరరావు. బి రెడ్డమ్మ, స్టాఫ్‌నర్స్ భారతమ్మ, ఫార్మసిస్ట్ షరీఫ్‌బాషా, ల్యాబ్ టెక్నీషియన్, ఆరోగ్య కార్యకర్తలు ఎస్. వి.రమణమ్మ డి.వరలక్ష్మి, ఆశ కార్యకర్త జి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



వాలంటీర్‌కు చెక్కును అందిస్తున్న సాయివికాస్‌రెడ్డి

వాలంటీర్‌కు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని తిప్పాయపల్లె గ్రామంలో వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న పొలిమేర ప్రతాప్ కు గురువారం ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత కుమారుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి రూ.20వేలు ఆర్థికసాయం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న పొలిమేర ప్రతాప్ కుమారుడి ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స కోసం సాయం అందించడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముక్కా వారిపల్లి సర్పంచ్ అరవ(శీ)ధర్, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, గౌతమ్, తిప్పాయపల్లె భార్గవ్, అంజిరెడ్డి, వెంకటరమణారెడ్డి, సంజీవ్ పాల్గొన్నారు.

గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్



ప్రయోగ నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రఘురామరాజు, సిఇఒ మోహన్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు వివిధ రకాల పరిశోధనల నమూనాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా రఘురామరాజు మాట్లాడుతూ రామానుజన్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసు కోవాలని, గణితం పట్ల ఆసక్తి పెంచు కోవాలని అన్నారు. తమ పాఠశాలలో ప్రయోగాత్మక విద్యకు ప్రాధాన్యమిస్తామన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ ఇన్‌ఛార్జి శేషారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలకు పాటూరు విద్యార్థులు

ప్రజాశక్తి-నందలూరు

కౌశల్ జిల్లాస్థాయి క్విజ్ పోటీలలో మొదటి స్థానంలో నిలిచి. రూ.7500లు నగదు బహుమతి పొందడంతో పాటు, రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలకు పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపి కయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాధవిలత మాట్లాడుతూ రాయచోటి డైట్‌లో జిల్లా స్థాయిలో జరిగిన కౌశల్ క్విజ్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు కె.రూప, టి.మణిదీప్ టి. వైష్ణవి మొదటి స్థానాన్ని సాధించారని అన్నారు. ఉపాధ్యాయులు సుదర్శన్ రాజు, షేక్ మహమ్మద్ షఫీ, వీరారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, అమ ర్నాథ్, శివరామకృష్ణ, జగన్, పవన కుమారి, శైలజ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

నిరుద్యోగ యువతకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-కలకడ

మండల కేంద్రమైన కలకడ వెలుగు కార్యాలయంలో జిల్లా అధికారి జెడిఎం సరితరెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను పూర్తిగా రూపుమాపడానికి నడుం బిగించాయని పేర్కొన్నారు. తిరుపతిలో మహిళలకు, చిత్తూరులో పురుషులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జాబ్స్ ఎపిఎం సుదర్శన్‌రాజు, సిసిలు మంజుల, శివశంకర్, జెసిఒలు చిన్నయ్య, కృష్ణయ్య, సంఘమిత్రులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కౌశల్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

జిల్లా కేంద్రమైన రాయచోటిలో బుధవారం జరిగిన కౌశల్ జిల్లాస్థాయి పోటీల్లో బి.కొత్తకోట మండలం, గట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గురుచరణ్ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సాధించిన విజయాలు అనే అంశం మీద పోస్టర్ ప్రజెంటేషన్‌లో ప్రథమ స్థానం సాధించాడు. పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కె.భాస్కర్ ఆధ్వర్యంలో వరుసగా రెండవ సంవత్సరం కూడా ప్రథమ స్థానం సాధించారు. ఈనెల 30న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయురాలు లలిత కుమారి తెలిపారు.



గురుచరణ్‌కు మెమెంటో, ప్రశంసా పత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా సిఎం జగన్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

మాట తప్పని, మడమతిప్పని నేత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా పట్టణ సమీపంలోని నక్కల వాండ్లపల్లె సమీపంలోని వైఎస్ఆర్ క్రికెట్ స్టేడియంలో భారీకేక్‌ను కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, జడ్‌పిపిటిసి వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ ప్రభావతమ్మ, తిరుపాల్ నాయుడు, ఎంపిటిసి చిట్టెమ్మ, ఆంజనేయులు నాయుడు, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, కౌన్సిలర్లు, వైసిపి ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జునరెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రిలో కేకుకట్ చేసి వేడుకలు చేసుకున్నారు. రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరంలో వైసిపి అభిమానులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం పురపాలక కార్యాలయంలో ఎంఆర్‌కెఆర్ కన్‌స్ట్రక్షన్ సంస్థ ద్వారా ఎమ్మెల్యే వాలంటీర్లకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి 51వ జన్మదిన వేడుకలను ఎంపిపి నరసింహులు, మండల వైసిపి కన్వీనర్ సదాశివరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆర్ఐ రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్ రెడ్డి, రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి కొమ్మేపల్లి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు ఘనంగా జరుపుకొన్నారు. సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేకుకట్ చేసి సిఎంకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ రామమోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు మహాదేవరెడ్డి, చంద్రా యుడు, విజయ్‌కుమార్‌రెడ్డి, రెడ్డిభాస్కర, హోటల్ రఫీ, మౌలాలి పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్ అహ్మద్ రక్తదాన శిబిరానికి విశేష స్పందన రావడంతో రక్తదానం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పెన్నిధి వై.యస్.జగన్మోహన్ రెడ్డి అని ఆయన కొనియాడారు. రక్తదాన శిబిరంలో మూడు వందల మందికి పైగా యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం పట్ల ముఖ్యమంత్రిపై ఎంత అభిమానం ఉందో తెలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, వైసిపి పట్టణం కన్వీనర్ సిఆర్ చిన్నికృష్ణ, ఎంపిటిసి రామసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు రఘునాథ్, ఆదెప్ప గౌడ్, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్‌బాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బి.కొత్తకోట: రక్తదానం చేస్తున్న యువకులు



రాయచోటి: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

కలికిరి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక మండల అభివృద్ధి కార్యాలయం నందు వైసిపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి వేంపల్లి నూర్జహాన్, జడ్‌పిటిసి పద్మజా, లోకవర్ధన్, సీనియర్ నాయ కులు నల్లారి తిమ్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా భారీగా కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్‌రెడ్డి, సర్పంచ్‌లు వెంకట్ రెడ్డి, గంగయ్య, కో-ఆప్షన్ నెంబర్ రిజ్వన, నాయకులు మధు రెడ్డి, రమణారెడ్డి, వెంకటపతి పాల్గొన్నారు. **వీరబల్లి** : సిఎం జగన్ జన్మదిన వేడుకలను ఎంపిడిఒ కార్యాలయం, 12 పంచాయతీలోనూ వైసిపి నాయకుడు వీరనాగిరెడ్డి, జడ్‌పిటిసి శివరాంగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్‌కట్ చేసి జగన్మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మల్లీశ్వరి, ఎంపిటిసిలు నాగులయ్య, పురుషోత్తం రెడ్డి, సర్పంచ్ గోపీనాథ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సీతారామరాజు, మండల జెసి ఎస్ కన్వీనర్ నరేష్ పాల్గొన్నారు. **నందలూరు:** సిఎం జగన్ జన్మదిన వేడుకలను మండల అధ్యక్షులు అన్నం నాగేంద్రమూర్తి, జెసిఎస్ కన్వీనర్ కలీముల్లాఖాన్ ఆధ్వర్యంలో నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వర్ఫ్స్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, నడివీధి సుధాకర్, ఆర్ముగం విశ్వనాథ్, పల్లె గ్రీష్మంత్‌రెడ్డి, షమీ ఉల్లాఖాన్, నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు, ఎంపిటిసి సుభాన్‌బాషా, సోమిశెట్టి ప్రభాకర్, పాటూరు సర్పంచ్ మోహన్ రెడ్డి, గుణయాదవ్, కాకి చంద్ర పాల్గొన్నారు. **కలకడ:** ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన కలకడలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ కూడలి నందు కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాల యం, దిగువ బట్టవా రిపల్లె లో కేక్‌కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేశారు. విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్, ఎంఇ ఒలు మునీంద్రనాయక్, రామచంద్రారెడ్డి, పార్టీ కన్వీనర్ కమలాకర్ రెడ్డి, స్కూల్ ఇన్‌ఛార్జి వైవి.రమణ, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. **తంభళ్లపల్లె:** స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వైసిపి నాయకుల ఆధ్వర్యంలో సిఎం జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి మండల కమిటీ చౌడేశ్వర్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, ఆర్‌బికె చైర్మన్ రెడ్డి మల్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కరీం,నాయకులు జమాల్ బాషా , మైనుద్దీన్, రామ్మూర్తి, తాళ్ల చంద్రశేఖర్, భాస్కర్‌రెడ్డి, రామశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : 'కొరముట్ల'

ప్రజాశక్తి- రైల్వేకోడూరు


ప్రభుత్వం అందించే ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సాంకేతిక విద్యపై మక్కువ పెంచుకోవాలని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు.గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51వ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం అటవీ శాఖ అతిథి గృహంలో వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి కలిసి చెట్లు నాటారు. కోడూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సినియర్ నాయకులు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమన వర్మ, స్టేట్ మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ ముజీబ్, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు అన్వర్ బాషా,మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు,చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్, ఆర్యవైశ్య సంగం అధ్యక్షుడు రమేష్, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు పాల్గొన్నారు. **కలకడ :** విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయంగా పెట్టుకున్నారని ఎంపిపి శ్రీదేవిరవికుమార్ కొనియాడారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు టాబ్స్‌ను పంపిణీ చేసినట్లు తెలిపారు. **పీలేరు:** పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను సర్పంచ్ పంపిణీ చేశారు. మండలంలోని 19 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 873 మంది విద్యార్థులకు ట్యాబులు మంజూరయ్యాయి. కార్యక్రమంలో మండల మహిళా కన్వీనర్ మహిత, రైతు విభాగం నాయకుడు భాస్కర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపిడిఒ డాక్టర్ మురళీమోహన్ రెడ్డి, ఎంఇఒలు వై. లోకేశ్వర్‌రెడ్డి, బి.పద్మావతి, స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు నటరాజన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కలికిరి :** విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ట్యాబ్‌లు అందిస్తున్నారని ఎంఇఒ కరీముల్లా తెలిపారు. స్థానిక జడ్‌పి హైస్కూల్, టి.చదివేవాళ్ళపల్లి పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సంపత్, బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం జయమ్మ, ఎంపిపి నూర్జహాన్, జడ్‌పిటిసి కాకర్ల పద్మజ, ఎంపిటిసి బోగేశ్, సిఆర్‌పిలు సురేష్ , రియాజ్, భాస్కర్, ముబారక్‌ఖాన్‌లు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రఘురామరాజు, సిఇఒ మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో



రైల్వేకోడూరు: విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న కొరముట్ల శ్రీనివాసులు

గురువారం విద్యార్థులు వివిధ రకాల పరిశోధనల నమూనాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా రఘురామరాజు మాట్లాడుతూ రామానుజన్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసు కోవాలని, గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. తమ పాఠశాలలో ప్రయోగాత్మక విద్యకు ప్రాధాన్యమిస్తా మని తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ ఇన్‌ఛార్జి శేషారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో గురువారం మండల ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు బైజుస్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఇఒలు చక్రధర్‌రాజు, నాగ తిరుమలరావు, కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ కెసి రూత్‌మేరీ, మండల నోడల్ పర్సన్ కొమ్మ శివప్రసాద్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **తంబళ్లపల్లె:** ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన ట్యాబ్ ఉచితంగా పంపిణీ చేశారు. తంబళ్లపల్లె జడ్‌పి , మోడల్ స్కూల్, కోటకొండ యుపి, కోసువారి పల్లె ,గోపిదిన్నె ఉన్నత పాఠశాలలోని 170 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ త్యాగరాజు , మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, వైస్ ఎంపిపి కరీం, సర్పంచ్‌లు విజయలక్ష్మీ, అరుణ, హెచ్‌ఎంలు హేమంత్ కుమార్, సురేష్ బాబు , రమణారెడ్డి ,చంద్రశేఖర్, నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు. **గాలివీడు:** ప్రతి ఒక్క విద్యార్థి ప్రయోజకులుగా ఎదగాలని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్య ఉద్దేశమని వైస్‌ఎంపిపి-1 మిట్టపల్లి యదుభుషణ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు ట్యాప్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి జల్లా ప్రభావతి, సర్పంచ్ మిట్టపల్లి లక్ష్మీదేవి, వైస్ ఎంపిపి2 గాలి శ్రీనివాసులు, మాజీ లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆవుల నాగభూషణ్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన చెకుముకి సైన్స్ సంబరాలు



రాయచోటి: విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న జెవివి నాయకులు

ప్రజాశక్తి-రాయచోటి

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని డైట్‌లో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పరీక్ష విజయవంతంగా ముగిసిందని జిల్లా ప్రధానకార్యదర్శి ప్రకాష్‌రెడ్డి అన్నారు.ఈ పరీక్షకు రాయచోటి మండలంలోని 20 పాఠశాలల నుంచి 60 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు. మండల స్థాయిలో మొదటి స్థానం పొందిన దివ్య తేజ స్కూల్, రాయచోటి మోడల్ స్కూల్ విద్యార్థులు భానువర్ధన్, జాహ్నవి ,మహిత జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. జిల్లాలో 30 మండలాల్లో ఈ పరీక్ష నిర్వహించినట్టు ఆయన తెలిపారు. డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శివ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథంపొందించేందుకు ఈ పరీక్ష దోహదపడుతుందని తెలిపారు. మండలశాఖ అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. జనవరి 7న జిల్లాస్థాయి చెకుముకి పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సభ్యులు బాబా ఫక్రుద్దీన్, వెంకటరమణ, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల కేంద్రంలోని సిపి శేషయ్య సంస్కృత పాఠశాలలో గురువారం జన విజ్ఞానవేదిక చెకుముకి పోటీలు నిర్వహించారు. మండలస్థాయిలో నిర్వహించిన జన విజ్ఞాన వేదిక చెకుముకి పోటీ పరీక్షల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనడం వలన పోటీ తత్వం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల సెక్రెటరీ వరదారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వంలో పాల్గొంటే రేపటి పౌరులుగా విజయపథంలో నడుస్తారని అన్నారు.కార్యక్రమంలో రాజయ్య ప్రత్యూష, పాఠశాల ఉపాధ్యాయులు గంజి నర్సింహులు, ఎన్.సుధాకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **మదనపల్లి:** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పోటీలలో విజయభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల స్థానిక జ్ఞానోదయ పాఠశాల, తెలుగు మీడియం , సిటిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారని జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు టి హరీంద్రనాథ్ శర్మ తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మెడల్స్, షీల్డ్‌లతోపాటు ప్రశంసా పత్రాలను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విజయభారతి కరస్పాండెంట్ డాక్టర్ ఎన్ సేతు, ఏ.తారకరామనాయుడు, సుధాకర్, గాలిరవీంద్ర, మునివెంకటప్ప, వేణుగోపాల్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచటానికి చెకుముకి నైపుణ్యత పరీక్షలను జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించినట్లు జడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజాద్‌అలీఖాన్, రమేష్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కె.ఎస్.ఎన్ మూర్తి తెలిపారు. నిమ్మనపల్లి జడ్పీ హైస్కూల్ (తెలుగు)లో జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో మండలంలోని ఎపి ఆదర్శ పాఠశాల, నిమ్మనపల్లి, రెడ్డివారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8,9,10 తరగతుల విద్యార్థులకు మండల స్థాయిలో " చెకుముకి పరీక్షల ను నిర్వహించారు. మండల స్థాయి పోటీలలో మొదటి స్థానంలో నిమ్మనపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎస్.శ్రావ్య, ఈ.అనిత, ఎం.కీర్తన నిలవగా, రెండవ స్థానంలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు హారిక రెడ్డి, వికాస్ రెడ్డి తోన్సియా నిలిచారన్నారు. మూడవ స్థానంలో రెడ్డివారిపల్లి జడ్పీ హైస్కూల్, నిమ్మనపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఉమ్మడిగా నిలిచారన్నారు. ఈ పోటీ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్, ట్రోఫీలను హెచ్‌ఎం అంజాద్ అలీ ఖాన్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట గోపాల్, శేఖర్, రమణప్ప, లలిత, మంజుల పాల్గొన్నారు.



బి.కొత్తకోట: క్రీడలకు స్థలాన్ని పరిశీలిస్తున్న కమిషనర్, సిబ్బంది

'ఆడుదాం ఆంధ్ర'కు మైదానాల పరిశీలన

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రలో భాగంగా బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలో క్రీడల నిర్వహణ కోసం మైదానాలు పరిశీలించినట్లు కమిషనర్ పి.ఆర్.మనోహర్ వెల్లడించారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం , టమోటా మార్కెట్ వెనుక వైపున ఉన్న ఆట మైదానాలను పరిశీలించామన్నారు.ఈ రెండు మైదానాలు క్రీడలు నిర్వహణ కోసం ఎంతో అనువుగా ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ రెడ్ శేఖర్, భువనేశ్వర్ ఆచారి, నగర పంచాయతీ ఆర్ఐ శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, పిఇటి తాజ్‌బాషా పాల్గొన్నారు. **తంబళ్లపల్లె:** మండలంలో జరగనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్పెషల్ ఆఫీసర్ జిల్లా అధికారి స్పందనక్క కోరారు. ఆటల నిర్వహణ కోసం తంబళ్లపల్లె జడ్‌పి ఉన్నత పాఠశాల కన్నెమడుగు, రేణుమాకులపల్లె పాఠశాలల్లోని మైదానాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సురేంద్రనాథ్, ఎంఇఒ త్యాగరాజు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో గురువారం విద్యార్థులకు ప్రిన్సిపల్ లీలాశ్రీహరి, అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల తహశీల్దార్ నరసింహకుమార్ మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలిపారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని చెప్పారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లి కుమారుడి, తల్లిదండ్రులకు, వివాహానికి హాజరైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. బాల్య వివామాలు చట్టరీత్యా నేరమని మైనర్‌ను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్స్‌చట్టం కింద పది సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు చక్రధర్‌రాజు, నాగతిరుమలరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మణెమ్మ, ఎం.జయలక్ష్మి, వై. నిర్మలాదేవి, మహిళా పోలీసు పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ కుమ్మరిపల్లెకు వెళ్లే దారిలో శ్రీసాయిబాబా ఆలయం వద్ద మధ్యాహ్నం భక్తులకు, పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఆర్ఐ కటారు సుబ్బరాయుడు, తులసమ్మ, కుమారి, కావేరిపాకు సురేష్‌బాబుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బద్రిబాబు, సునీత, శ్రీ నికేష్, జోషిక, బాబు, అరుణ, పవన్, నట్వా పాల్గొన్నారు.

ఉపాధి హామీలో సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-కలికిరి

స్థానిక మండల కేంద్రంలో జరిగిన సామాజిక తనిఖీలో భాగంగా రూ.50,250లు రికవరీ చేసినట్లు ఎపిఒ సుజాత వెల్లడించారు. గత పది రోజులుగా మండలంలో జరుగుతున్న సామాజిక తనిఖీల్లో భాగంగా మండల వనరుల కేంద్రంలో ఓపెన్ ఫారం నిర్వహించినట్లు తెఇపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీడీ మద్దిలేటి హాజరయ్యారు. 17 విడత మండలంలో 2022-23 జరిగిన అన్ని గ్రామాలు ఉపాధి హామీ తనిఖీల్లో నిర్వహించి తనిఖీల్లో కేవలం రూ.50,250 రికవరీ చేశామన్నారు. కార్యక్రమంలో డివిఒ బాను ప్రకాష్, శివ ప్రసాద్, ఉమామహేశ్వర్, ఎంపిడిఒ గంగయ్య యాదవ్, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జనసేనలో పలువురి చేరిక

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు నియోజవర్గంలో పలువురు యువత జనసేన పార్టీలో చేరికకు ఆసక్తి చూపుతున్నారని ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలపరవి తెలిపారు. గురువారం ఆయన పీలేరులో మీడియాతో మాట్లాడుతూ పీలేరు మండల అధ్యక్షుడు మోహన్‌కృష్ణ, ఉపాధ్యక్షుడు గురుమోహన్, ప్రధాన కార్యదర్శి గజేంద్ర, హరీష్, నవీన్, చిరంజీవి యువత అధ్యక్షుడు గౌస్ సంయుక్త ఆధ్వర్యంలో యువత జనసేనలో చేరినట్లు తెలిపారు. పార్టీలో కొత్తగా చేరిన యువకుల్లో భార్గవ్, యతేంద్ర, వెంకటరమణ, యశ్వంత్, యోగేష్, శీను, ఆసిఫ్, సురేంద్ర, ప్రసాద్‌లు ఉన్నారని పేర్కొన్నారు.

ఎస్ఐగా ఎంపికైన శ్రీకాంత్

ప్రజాశక్తి-ములకలచెరువు




ఎస్ఐగా ఎంపికైన శ్రీకాంత్

మండల పరిధిలోని సోంపల్లి గ్రామపంచాయతీ, అడివిచెరువు గ్రామం బోరెడ్డి గారిపల్లి ఎస్‌సి కాలనీకి చెందిన గంట్ల శ్రీకాంత్ ఎస్ఐగా ఎంపికయ్యాడు. పోలీస్ రిక్రూట్మెంట్ నిర్వచించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాడు. బుధవారం పోలీస్ రిక్రూట్మెంట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఎస్ఐ ఎంపికైన వారి జాబితాను విడుదల చేసింది. 221 మార్కులు సాధించి శ్రీకాంత్ ఎస్ఐ ఉద్యోగా నికి ఎంపికయ్యాడు. దళిత కుటుంబానికి చెందిన శ్రీకాంత్ తల్లిదండ్రులు శ్రీనివా సులు, ఉత్తమ్మలు ప్రతిరోజు కూలీ పనులు చేసుకుని జీవనం సాగించేవారు. డిగ్రీ వరకు చదువుకున్న శ్రీకాంత్ పట్టుదలతో ప్రభుత్వం నిర్వహించిన పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ పరీక్షలకు బాగా చదివి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాడు. పట్టుదలతో చదవడం వల్ల ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించానని, చిన్నప్పటినుండి పోలీసు కావాలనే తపన ఉండేదని, దీంతో ఎలాగైనా పోలీసు ఉద్యోగం సాధించాలని కష్టపడి చదవడం వల్ల ఎస్ఐగా ఎంపికైనట్లు శ్రీకాంత్ తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డిఎల్‌పిఒ

ప్రజాశక్తి-నందలూరు

భవన నిర్మాణ అనుమతులలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజంపేట డివిజనల్ పంచాయతీ అధికారి పార్వతి సూచించారు. గురువారం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గతంలో జరిగిన అవకతవకలపై ఆమె విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2017-18 సంవత్సరం నుంచి 2023 వ సంవత్సరం వరకు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులు సక్రమంగా లేవని పంచాయతీ సెక్రెటరీ రాజేంద్రప్రసాద్‌రెడ్డి కలెక్టర్ గిరీషకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాము ఇక్కడికి రావడం జరిగిందని అన్నారు. ఈ విచారణకు గతంలో ఇక్కడ పనిచేసిన పంచాయతీ సెక్రెటరీ ప్రసాద్‌రావును హాజరుకావాలని సమాచారం అందించగా, ఆయన హైకోర్టులో పనుల నిమిత్తం హాజరుకాలేనని రాతపూర్వకంగా నివేదించడం జరిగిందని అన్నారు. తదుపరి విచారణకు తప్పక హాజరుకావాలని నోటీసు పంపిస్తామన్నారు.2018 నుండి గ్రామపంచాయతీలో కార్యకలాపాలు ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ అనుమతుల కోసం కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు గౌరీ, నరసింహులు సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డిఎల్‌పిఒ పార్వతి